**LAKIREDDY BALI REDDY COLLEGE OF ENGINEERING**
**(AUTONOMOUS)**
**Accredited by NAAC with 'A' Grade (GPA: 3.20 out of 4), MHRD India Rankings NIRF-2022 (Rank-Band: 251-300)**
**Accredited by NBA under Tier-I (ECE, EEE, ME, CSE & IT), Approved by AICTE, New Delhi and Affiliated to JNTUK, Kakinada**
**L.B.Reddy Nagar, Mylavaram-521230, N.T.R Dist, Andhra Pradesh, India.**

## *DEPARTMENT OF NATIONAL SERVICE SCHEME*

**Name of the Program: International Day of Yoga (IDY-2022)**

**Date of the Program: 21.06.2022**

**No. of Members Participated: 200**

**Brief Report of the Program:**

LBRCE NSS Unit had conducted "**International Day of Yoga"** on 21st Jun, 2022 Organized by NSS Unit, LBRCE.
The programme was inaugurated by Dr.K. Appa Rao, Principal; vice principal Dr K Harinadha Reddy, Dr. B Siva Hari Prasad and Yoga Teacher J.V.D Prasad has given the lecture on importance of yoga in our daily life. All the Teaching and Non-Teaching faculty have done yoga Asanas like Tadasana-Urdhva Hasatasana, Skandha Chakra-Uttana mandukasana & kati Chakrasana, Ardha Chakrasana-Prasarita padottanasana, Nadishodhana Pranayama, Bharamari pranayama and remaining protocols have been done by all staff members. One of our faculty briefed importance of yoga in our daily and the advantages he could observed after doing yoga.

**Photos taken:**







**Dr K.Appa Rao, Principal, Mr J.V.D. Prasad Yoga Teacher & Dr Venkateswarlu of MBA Dept. briefing the Importance of yoga in our daily life and its improvement in health.**




**Faculty of Lakireddy Bali Reddy College Of Engineering performing Yoga Asanas.**




**Faculty of Lakireddy Bali Reddy College Of Engineering performing Yoga Asanas.**




**Yoga Teacher Performing yoga and make all the college members to perform yoga on IDY-2022.**

**Press clippings:**

ABN ఆంధ్రజ్యోతి

# యోగాతో పరిపూర్ణ ఆరోగ్యం

## ● యోగా దినోత్సవంలో వక్తలు

**జగ్గయ్యపేట, జూన్ 21 :** యోగాతో పరిపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వక్తలు పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కె.అగ్రహారం వద్ద పాలేటిలో డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నీటిలో చేసిన యోగా విన్యాసాలు ఆకట్టుకున్నాయి. కోచ్ పాండురంగారావు, లక్ష్మీ దంపతుల పర్యవేక్షణలో జాతీయ జెండాలతో పద్మాకృతి, వర్తులాకారం, పద్మాసనం, చక్రాసనాలు వేశారు. జగ్గయ్యపేట కోర్టులో న్యాయమూర్తులు శాంతిశ్రీ, శోభారాణి, బార్ అధ్యక్షుడు వై.ధనుంజయుడు ఇతర న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కోర్టు ప్రాంగణంలో యోగా సాధన చేశారు. విజ్ఞాన్ హైస్కూల్‌లో డైరెక్టర తన్నీరు సుధారాణి ఆధ్వర్యంలో యోగ శిక్షకురాలు సిరిపిరెడ్డి లీలావతి ముఖ్యఅతిథిగా హాజరైన యోగాసాధన చేయించారు. మార్కెట్ యార్డులో, ఎస్జీఎస్ కళాశాలలో యోగ శిక్షకుడు వంగవేటి సాయి యోగసాధకులు, కళాశాల అధ్యాపక సిబ్బందితో యోగాసనాలు వేయించారు. సత్యసాయి ప్రార్థనా మందిరంలో భగవద్గీత నేర్చుకుంటున్న పిల్లలు యోగాభ్యాసం చేశారు. **నందిగామ రూరల్ :** మండలంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. వాసవీ క్లబ్, వాసవీ వనిత క్లబ్, సిల్వర్ స్టార్ క్లబ్‌లతో పాటు పలువురు యోగా అభ్యాసకులు యోగా దినోత్సవం సందర్భంగా యోగా గురువు సంగెపు సుబ్బారావు, కామేశ్వ రరావు, కిలారు ప్రసాద్, మహంకాళి రాంబాబు, ఉడతా శ్రీనివాసరావు, తదితరులను ఘనంగా సత్కరించారు. మానవాళి జీవితంలో మహ ర్షులు తెలిపిన యోగా ఆరోగ్య సూత్రాలు అలవర్చుకుని పరిపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు తొర్లికొండ సీతారామయ్య, నాయకులు బండారు కేదార్‌నాథ్ శర్మ, ఘంటా వెంకట్రావ్, సత్యనారాయణ, కోటేశ్వరరావు, వందేమాతరం అశోక్, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, కొత్తా నాగప్రభాకర్, మారం అమరయ్య, శిరీష, నాగజ్యోతి, జ్యోతి, సంధ్యారాణి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

**వీరులపాడు :** పెద్దాపురం గ్రామంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన యోగా శిక్షణా కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాసనాలు వేశారు. ఆమె మాట్లాడుతూ మనం తినే ఆహారం సైతం కలుషితమవుతున్న తరుణంలో మానవ నిత్య జీవనంలో యోగాను దినచర్యగా మార్చుకోవాలని తెలిపారు. యోగాతో మానసిక, శారీరక ప్రశాంతత చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిప్పులపల్లి శాంతమ్మ, మాజీ సర్పంచ్ ఆవుల మాధవి, పలువురు నాయకులు, మహిళలు పాల్గొన్నారు. **తిరువూరు :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కోర్టులో యోగా టీచర్ రాణి నిర్వహించిన యోగా కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శివకిరణ్, అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జి లెనిన్‌బాబు, న్యాయవాదులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ సుశీలరావు, అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం ఆయుష్ ఆధ్వర్యంలో వైద్యులు కవిత, సుకన్య, వాణిలు ఉచిత మెడికల్ క్యాంప్‌లో వైద్యసేవలు అందించారు. **పెనుగంచి ప్రోలు :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మంగళవారం కేవీఆర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పీడీ వెంకటరమణ, సీఈటీ దుర్గా ప్రసాద్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. గురు విశ్వస్ఫూర్తి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో తంబరేణి పంక్షన్ హాల్‌లో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. యోగా విశిష్టతను వివరించారు. **గంపలగూడెం :** గంపలగూడెం, పెను గొలను గ్రామాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. పెనుగొలను గ్రంథాలయంలో, 99 నంబరు అంగన్‌వాడీ కేంద్రంలో యోగా గురువు రామిశెట్టి శ్రీరామ్, గంపలగూడెం గ్రంథాలయంలో యోగా గురువు గోపి బాలబాలికలతో యోగాసనాలు వేయించారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రంథాలయాధికారులు జ్యోతిర్మయి, ఎస్.నాగేశ్వరరావు, సాయిబాబా సేవా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. **విస్సన్నపేట:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విస్సన్నపేటలో ఘనంగా నిర్వహించారు. సమర సత ఫౌండేషన్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ, ఆర్.ఎస్.ఎస్ నాయకులు యోగాసనాలు వేశారు. యోగాతో జీవన ప్రమాణాలు పెరుగుతాయని ఫౌండేషన్ మండల అధ్యక్షుడు అన్నాడు. కేడీసీసీబీ డైరెక్టర్ భూక్యా రాణి, సూర్యనమస్కారాలు వేసి ఆసనాలు వేశారు. **మైలవరం :** యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కె.అప్పారు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని పలు చోట్ల విద్యార్థులకు, క్రీడాకారులకు, ప్రజలకు యోగాసనాలు నేర్పించారు. ఎల్.బి.ఆర్.సి.ఈలో జె.డి.వి.ప్రసాద్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి బి.శివహరిప్రసాద్, డీన్స్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు. బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో పి.వెంకటేశ్వరరావు, సాయిదశరథ, శేఖర్, నరేంద్ర పాల్గొన్నారు. యోగా మాస్టర్ పిట్టల అప్పారావును బీజేపీ నేతలు శాలువాతో సత్కరించారు. మైలవరం జూనియర్ సివిల్ కోర్టు హాల్లో న్యాయమూర్తి షేక్ షిరీన్, న్యాయవాదులు పాల్గొన్నారు.

Date : 22/06/2022 EditionName : NTR VIJAYAWADA(NTR VIJAYAWADA DISTRICT) PageNo : 8

**(Dr B Siva Hari Prasad)**
NSS Program Officer

**(Dr K Appa Rao)**
Principal